# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

సంపుటి : 3 | సంచిక : 28 | ఆదివారం 20 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను




## దొంగ నాటకాలు ఆపండి
### గులాబీ నేతలకు వార్నింగ్

- తమ ప్రభుత్వ పాలనలో పేదలకు అన్యాయం జరిగే ప్రసక్తే లేదు
- గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో పేదలకు అసలైన అన్యాయం జరిగింది
- అందుకే రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది తాము అధికారం చేపట్టాం
- గాంధీ కుటుంబం ఉంటేనే దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుంది
- మహిళలకు రిజర్వేషన్ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ
- 89మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారు
- పదవులను త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుంది
- మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డు రావడం సంతోషంగా ఉంది
- రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో రేవంత్

హైదరాబాద్

హైదరాబాద్ లోని చార్మినార్ వద్ద శనివారం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే సద్భావన అవార్డుకు ఎంపికైన గీతారెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ పాలనలో పేదలకు అన్యాయం జరిగే ప్రసక్తే లేదన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో పేదలకు అసలైన అన్యాయం జరిగిందని, అందుకే రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది తాము అధికారం చేపట్టామన్నారు. గాంధీ కుటుంబం ఉంటేనే దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని, మహిళలకు రిజర్వేషన్ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు.ఇక బీఆర్ఎస్ పై ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శలు గుప్పించారు. నిన్న కేటీఆర్, హరీష్ రావులు చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ..

- మిగతా3లో



## జీవో 29 వెనుక భారీ కుట్ర

- బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్
- "నన్ను అరెస్ట్ చేసే దమ్ము తెలంగాణలో ఎవడికి ఉంది.
- నన్ను అరెస్ట్ చేయలేదు.. అడ్డుకున్నారు
- నిరుద్యోగుల ఆందోళనపై బీఆర్ఎస్ కుట్ర చేసింది
- గ్రూప్-1 అభ్యర్థులు చేస్తున్న ర్యాలీలో చొరబడి గొడవలు సృష్టించాలని బీఆర్ఎస్ నేతలు చూశారు
- నిరుద్యోగులకు కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి శ్రేణులు మద్దతు
- విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట
- బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్

జీవో 29 వెనుక భారీ కుట్ర దాగి ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని ఎవరూ కోరలేదని చెప్పారు. రీషెడ్యూల్ చేయాలని మాత్రమే అభ్యర్థులు కోరుతున్నారని అన్నారు. విద్యార్థుల మీద పెట్టిన కేసులను రేవంత్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని కోరారు. లేకపోతె తాను మళ్లీ అశోక్ నగర్ వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇవాళ(శనివారం) బీజేపీ కేంద్ర

- మిగతా3లో



## రష్యాకు ప్రధాని మోడీ

- ఈనెల 22, 23 తేదీల్లో కజాన్ వేదికగా 16వ బ్రిక్స్ సమ్మిట్
- ఈ సందర్భంగా మోదీని స్వయంగా పుతిన్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశానికి కదలనున్నారు
- ఇక గడిచిన నాలుగు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ రష్యాకు వెళ్లడం ఇది రెండోసారి

## పేదల జీవితాలంటే తమాషాగా ఉందా!

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాత్రికి రాత్రి బుల్డోజర్లతో ఇండ్లు కూల్చానుకోవడం ఏమాత్రం సరికాదు
- ప్రాణాలకు తెగించైనా పేదల ఇండ్ల కూల్చివేతలను మేం అడ్డుకుంటాం
- పేద ప్రజలను ఈ ప్రాంతం నుంచి వేరుచేస్తామంటే ఊరుకునేది లేదు
- పేదవాడి ఇల్లు కూల్చి ఆ స్థలంలో సుందరీకరణ చేస్తామనుకుంటే బిజెపి సహించదు
- బాధిత ప్రజల పక్షాన మేం నిలబడుతాం



హైదరాబాద్

మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇండ్లకు మార్కింగ్ చేస్తూ ఇండ్లు కూల్చివేస్తామంటూ రేవంత్ ప్రభుత్వం ప్రకటిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం అయన మూసి పరివాహక ప్రాంతంలో పర్యటించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో అనేక సంవత్సరాలుగా మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న పేదప్రజలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ముందు పేదల ఇండ్లు కూల్చకుండా మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలి. పేదవాడి ఇల్లు కూల్చి

- మిగతా3లో



## ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యం

- సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు..
- వాతావరణ మార్పులు అందరిపై ప్రభావం చూపుతున్నాయి
- సీజేఐ జస్టిస్ చంద్రచూడ్
- ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీజేఐ
- పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వంతో ప్రజలు కలిసి పని చేయాలని వ్యాఖ్య

## జనవరిలో రైతు భరోసా

- ఇంతకాలం ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా'పై కీలక ప్రకటన
- రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని వారు 4 లక్షల మంది ఉన్నారు
- వారికి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ మొత్తం జమకాలేదు
- ప్రతీ ఏడాది రెండు విడుదలుగా అందించింది



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇంతకాలం ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా'పై కీలక ప్రకటన చేసింది. అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిసితుంది. తాజాగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీని ఈ నెలలోపు పూర్తి చేస్తామని అన్నారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని వారు 4 లక్షల మంది ఉన్నారని, వారికి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ మొత్తం జమకాలేదని అన్నారు. ఈ సమస్యలను పూర్తి చేసిన తరువాత రూ.2 లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీని విడతల వారీగా చేస్తామని అన్నారు. అయితే రైతు భరోసా ఎప్పుడు ఇచ్చే అవకాశం ఉందంటే? తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో 'రైతు బంధు' పథకాన్ని తీసుకొచ్చింది.వ్యవసాయ రైతులకు పెట్టుబడి సాయం కింద పంట వేసుకునే ప్రారంభంలోనే అందించాలని

- మిగతా3లో

## గత పాలకుల వల్లే మురికి కూపంలా మూసీ

- నల్లగొండకు సైతం మొన్నటివరకూ మురికి నీళ్లు వెళ్లేవి
- కేసీఆర్ చేసిన పనుల వల్ల ఇప్పుడు స్వచ్ఛమైన నీళ్లు వెళ్తాయి
- 2014లో కేసీఆర్ సీఎం అయ్యేదాకా ఎవరు సీఎంగా ఉన్నారో, ఏ పార్టీ అధికారంలో ఉందో ప్రజలకు తెలుసు
- ఆ తరువాత ఇప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉందో మీకు తెలుసు.

హైదరాబాద్

గత ఐదారు దశాబ్దాలుగా మురికి నీళ్లు వచ్చేవని, కేసీఆర్ హయాంలో ఎస్టీపీలు కట్టిన తరువాత నీళ్లు శుభ్రంగా వస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాగోల్ లోనిన శనివారం ఉదయం పరిశీలించారు. నల్లగొండకు సైతం మొన్నటివరకూ మురికి నీళ్లు వెళ్లేవి, కేసీఆర్ చేసిన పనుల వల్ల ఇప్పుడు స్వచ్ఛమైన నీళ్లు

- మిగతా3లో



# రైతులకు గుడ్ న్యూస్..
# ఈ పథకం కింద రూ. 15 లక్షల సాయం

దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుంది. అయితే దేశ జనాభాలో సగానికి మందిపైగా ప్రజలు నేటికి వ్యవసాయమే జీవనాధారం. పంట పండించడం కోసం భారీగా పెట్టుబడి పెడుతున్న.. ఫలితం మాత్రం ఆశించినంతగా రావడం లేదు. ఈ నేపథ్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆ క్రమంలో రైతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుంది. అందులోభాగంగా వారి ఆర్థిక ప్రయోజనాలు అందించడం కోసం.. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించింది. దాంతో ప్రతి ఏటా రైతులకు రూ. 6 వేల నగదు విడతల వారీగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో పడుతుంది. ఇది కాకుండా రైతుల కోసం ప్రభుత్వం మరో పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద రైతులకు వారి వ్యాపారానికి ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఇంతకీ ఈ స్కీమ్ ఏమిటి.. ఈ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవచ్చు అంటే.. ఇలా చేసుకోవాలి.



రైతులను వాణిజ్యపరంగా బలోపేతం చేయడానికి, వారిని స్వావలంబన చేయడానికి భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ ఎఫ్‌పీవో పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద 11 మంది రైతులు సమూహంగా ఏర్పడాలి. అంటే రైతు ఉత్పత్తిదారు సంస్థగా ఏర్పడి.. వ్యవసాయానికి సంబంధించిన వ్యాపారాన్ని స్థాపించడానికి ప్రభుత్వం రూ.15 లక్షలు ఆర్థిక సహాయంగా అందజేస్తుంది. ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా లబ్ది పొందాలంటే.. ఈ సంస్థలో కనీసం 11 మంది రైతులు ఉండాల్సి ఉంది. అప్పడే ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..

మీరు రైతు అయితే..ఎఫ్‌పీవో ఏర్పాటు చేయగల సామర్థ్యం కలిగి ఉంటే.. మీరు ఈ పథకం ప్రయోజనాలను పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అందుకోసం ముందుగా ఈ పథకం అధికారిక వెబ్ సైట్ https://www.enam.gov.in లోకి వెళ్లాలి. అనంతరం హోమ్‌పేజీలో వివరాలు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత.. లాగిన్ అవ్వాలి. ఆ క్రమంలో మీరు అభ్యర్థించిన మొత్తం సమాచారాన్ని నమోదు చేసి, ఫారమ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఈ స్కీమ్‌లో రిజిస్ట్రేషన్ కోసం, మీరు %ఖీూ% యొక్క ఎండీ (%వీణ%) లేదా సీఈవో లేకుంటే మేనేజర్ పేరు, చిరునామా, ఇ-మెయిల్ %×ణ%తోపాటు సంప్రదింపు నంబర్ అందించాల్సి ఉంటుంది.

# ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యం


మత్స్యకారులు, రైతులు, సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్లై రచించిన 'ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం అక్టోబర్, డిసెంబర్‌లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్రంతో పాటు ప్రజలు కలిసి పని చేయాలన్నారు. వాతావరణ మార్పులపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గోవా గవర్నర్ పీఎస్ శ్రీధరన్ పిళ్లై రచించిన 'ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని సీజేఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు మత్స్యకారులు, రైతులతో పాటు సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ప్రస్తుతం అక్టోబర్, డిసెంబర్‌లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు



రాష్ట్రంతో పాటు పౌరులు కలిసి పని చేయాలని సీజేఐ పిలుపునిచ్చారు. నిన్న గోవాలో వర్షాలు కురిశాయని.. నారాలి పౌర్ణమి రోజున మత్స్యకారులు సముద్రానికి కొబ్బరికాయలు సమర్పిస్తే వర్షాలు ముగుస్తాయని చిన్నప్పుడు చెప్పేవారన్నారు. కానీ, అక్టోబర్, డిసెంబర్‌లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. వాతావరణ మార్పులతో అన్ని వర్గాలు నష్టపోతున్నాయన్నారు. వాతావరణ మార్పు సంపన్నులను మాత్రమే ప్రభావితం చేయదని.. కానీ ఇది సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలకు చెందిన మత్స్యకారులు, రైతులను కూడా ప్రభావితం చేస్తోందన్నారు. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఏ రాష్ట్రం పర్యావరణాన్ని పరిరక్షిస్తుంది, మెరుగుపరుస్తుంది. అడవులను, వన్యప్రాణులను రక్షించాలని నిర్దేశిస్తుంది. అయితే, ఆర్టికల్ 51%ూ (స్త్ర%) ప్రకృతిని రక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని చెబుతుంది' అన్నారు. దేశంలోని న్యాయస్థానాలు సుస్థిర అభివృద్ధి సూత్రం, కాలుష్యదారుల చెల్లింపుల భావనతో పాటు ఇంటర్-జనరేషన్ ఈక్విటీ ఆధారంగా స్థిరమైన న్యాయశాస్త్రాన్ని కూడా అభివృద్ధి చేశాయని సీజేఐ చెప్పారు. ఇంటర్-జనరేషన్ ఈక్విటీ అనేది అమ్మమ్మలు, తాతలు మనకు నేర్పించిన విషయాలు అన్నారు. ప్రకృతి గురించి పొందిన జ్ఞానాన్ని తరతరాలకు అందించడం, మనం గతంలోని పాఠాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు.

# మరాఠీ ఎన్నికల్లో రెండు శివసేనలు, ఎన్సీపీలు పోటీ

**ముంబై :** భారత రాజకీయాల్లో ఏదైనా సాధ్యమేనని మహారాష్ట్ర రాజకీయాలు నిరూపిస్తున్నాయి. అక్కడ మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడి కూటమి ఎన్నికల్లో తలపడుతున్నాయి. మహా యుతి కూటమికి బీజేపీ నేతృత్వం వహిస్తూండగా.. ఎన్సీపీ, శివసేన భాగస్వాములు. మహా వికాస్ ఆఘాడిలో ఎన్సీపీ, శివసేన భాగస్వాములే. కాకపోతే పాత యజమాను లు ఈ పార్టీలకు కొత్త ఓనర్లు. ఓటర్లకు ఈ సారి ఈ గందరగోళం తప్పదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి మొత్తం 48 స్థానాల్లో 30 లోక్ సభ సీట్లను కైవసం చేసుకుంది. మహారాష్ట్రలో రాజకీయం భిన్నంగా ఉంది. రెండు కూటములు .. ప్రతి కూటమిలో మూడు రాజకీయ పార్టీలున్నాయి. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే 13 సీట్లు గెలుచుకుంది. బీజేపీ అనుకున్నని స్థానాల్లో గెలవలేకపోయింది. తొమ్మిది సీట్లలో గెలిచింది. తర్వాత ఉద్ధవ్ ధాకరే శివసేన పార్టీ 9 సీట్లలో గెలిచింది. శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 8, ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన షిండే పార్టీ 7 చోట్ల గెలిచింది. ఒక్క చోట ఎన్సీపీ అజిత్ పవార్ పార్టీ గెలిచింది. మహారాష్ట్రలో ఎలాంటి పరిస్థితి ఉందంటే.. ఏ పార్టీకి కనీసం 30 శాతం ఓట్లు తెచ్చుకునే పరిస్థితి లేదు. లోక్ సభ ఎన్నికల సరళిని చూస్తే భారతీయ జనతా పార్టీకి 9 లోక్ సభ సీట్లే వచ్చినా ఆ పార్టీకి ఇరవై ఆరు శాతం వరకూ ఓట్లు వచ్చాయి. దీనికి కారణం ఎక్కువ సీట్లలో పోటీ చేయడం. అదే అత్యధిక సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీకి వచ్చి న ఓట్లు పదహారు శాతమే. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలుగా ఉన్న శివసేన ఉద్ధవ్ ధాకరే,




ఎన్సీపీ శరద్ పవార్ పార్టీలకు కలిపి ఇరవై ఏడు శాతం ఓట్లు వచ్చాయి. ఇలా అన్ని పార్టీలు ఓట్లు చీల్చుకున్నాయి. అదే సమయంలో మజ్లిస్ కూడా మహారాష్ట్రలో బలంగానే ఉంది. మహారాష్ట్రలో బీజేపీ, కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలు మినహా ఇతర చోట్ల.. రెండు శివసేన పార్టీలు, రెండు ఎన్సీపీ పార్టీలు బరిలో ఉంటాయి. వాటికి వేర్వేరు గుర్తులు అయినప్పటికీ క్యాడర్,ఓటర్లు అంతా ఆ పార్టీకి చెందిన వారే. పార్లమెంట్ ఎన్నికల్లో అసలు పార్టీలను చేతుల్లోకి తీసుకున్న నేతలకు ఇబ్బంది ఎదురయింది. షిండే శివసేన పార్టీ తనదేనని నిరూపించేందుకు కాస్త సీట్లు తెచ్చుకున్నారు కానీ అజిత్ పవార్ మాత్రం ఎన్సీపీ తనదేనని నిరూపించుకోలేక పోయారు. ఒక్క చోటే గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇవ్వబోయే తీర్పు.. ఆయా రాజకీయ పార్టీల భవిష్యత్ ను కూడా తేల్చేస్తాయి. అజిత్ పవార్ తన పార్టీకి మెరుగైన సీట్లు తెట్టిపెట్టలేకపోతే మళ్లీ పార్టీని విలీనం చేసుకోవాల్సిందే. మరోసారి అధికారంలోకి షిండే రాలేకపోతే అందరూ శివసేనలోకే వెళ్లిపోతారు. అందుకే ఈ ఎన్నికలు రాజకీయ పార్టీల ఉనికి కూడా కీలకమే

# బిష్ణోయ్ కమ్యూనిటీలో మృతదేహాలను ఏం చేస్తారో తెలుసా ?

**జైపూర్ :** పర్యావరణ పరిరక్షణ కోసమే ఈ ఆచారం నిర్వహిస్తామని సమాజ ప్రజలు అంటున్నారు. రాజస్థాన్‌లో బిష్ణోయ్ కమ్యూనిటీ ఎక్కువగా నివసిస్తోంది.కృష్ణ జింకలను పూజించే బిష్ణోయ్ కమ్యూనిటీ ప్రకృతిని ప్రేమిస్తుంది. గురు జంభేశ్వరుని 29 నియమాలలో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ ప్రముఖమైనవి. ఈ సమాజం హిందూ మతంలో ఒక భాగం. కానీ ఆ కమ్యూనిటీలో భిన్నంగా అనిపించే కొన్ని ఆచారాలున్నాయి. అటువంటి ముఖ్యమైన ఆచారం అంత్యక్రియలు. బిష్ణోయ్ సమాజంలో మృతదేహానికి చితి పెట్టరు. గొయ్యి తవ్వి పూడ్చిపెడతారు. ఈ ప్రక్రియను సాయిలింగ్ అంటారు. పర్యావరణ పరిరక్షణ కోసమే ఈ ఆచారం నిర్వహిస్తామని సమాజ ప్రజలు అంటున్నారు. రాజస్థాన్‌లో బిష్ణోయ్ కమ్యూనిటీ ఎక్కువగా నివసిస్తోంది. దీని తర్వాత వారు హర్యానా తర్వాత మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించారు. బిష్ణోయ్ ఒక శాఖ 1485లో బికనేర్‌లోని ముఖమ్ గ్రామంలో గురు జంభేశ్వర్ చేత సెటిల్ అయింది. ఈ విభాగంలో చేరే వ్యక్తుల కోసం ప్రవర్తనా నియమావళి ఆయన ఆధ్వర్యంలో రూపొందించబడింది. దీనిలో 29 నియమాలు నిర్దేశించబడ్డాయి. వీటిలో జంతువులు, పర్యావరణ ప్రేమకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఈ శాఖ ఆచారాలు కూడా భిన్నంగా ఉంటాయి. వీటిలో అంత్యక్రియలు కూడా ఉన్నాయి.కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, బాబా సిద్ధిఖీ హత్య తర్వాత, బిష్ణోయ్ సంఘం వార్తల్లో నిలిచింది. బిష్ణోయ్ సమాజంలో గురు జంభేశ్వర్ అన్ని ఆచారాలను చాలా సరళమైన పద్ధతిలో అమలు చేశారు. ప్రకారం.. బిష్ణోయి కమ్యూనిటీ భిన్నమైన ఆచారాలను కలిగి ఉంటుంది. హిందువులలో 12 రోజుల నిడివి గల పటక్ (సోగ్) ఉండగా, బిష్ణోయ్ శాఖలో మూడు రోజుల సుతక్ ఉంది. అంత్యక్రియల కోసం తన పూర్వీకుల భూమిలో ఒక గొయ్యి తవ్వి, తన మృతదేహాన్ని పూడ్చిపెట్టమని శాఖ వ్యవస్థాపకుడు గురు జంభేశ్వర్ కోరాడు.బిష్ణోయ్ శాఖ నియమాల ప్రకారం.. ఏ వ్యక్తి మరణించిన బిష్ణోయ్ కమ్యూనిటీలో దహనం చేయరు. గురు జంభేశ్వర్ మహారాజ్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికి కారణం అటవీ సంరక్షణ. మృతదేహాన్ని కాల్చడానికి కలప అవసరమని.. దీని కోసం పచ్చని చెట్లను నరికివేస్తారు. మృతదేహాలను కాల్చడం వల్ల గాలి కలుషితమవుతుందని ఈ సమాజం విశ్వసిస్తుంది, అందుకే సమాజంలో దహన సంస్కారాలు చేయడానికి గురు జంభేశ్వర్ మహారాజ్ నిర్ణయం తీసుకున్నారు.

## ఫస్ట్ నైట్... మర్నాడు డబ్బులు, నగలతో జంప్

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లో ఓ విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పెళ్లి రోజు రాత్రి వరుడి ముందు ఒక వధువు భారీ కోరిక కోరింది. అది విని వరుడు షాక్ అయ్యాడు. అయితే అందుకు వరుడితో సహా అతని తరపు వారు వ్యతిరేకించడంతో, వారిని గ్యాంగ్ రేప్‌లో ఇరికిస్తానని బెదిరించింది. ఇక మరుసటి రోజు కుటుంబసభ్యులు చూసేసరికి, నగదు, నగలతో వధువు ఇంట్లో నుంచి పారిపోయింది. దీంతో లబోదిబో మంటూ వరుడు పోలీసులను ఆశ్రయించాడు.పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. పెళ్లిరోజు రాత్రి కానుకగా వరుడి నుంచి వధువు రూ.5 లక్షలు, తన పేరుతో ఆస్తి మొత్తం రాయాలంటూ డిమాండ్ చేసింది నవ వధువు. అట్లాగైతేనే కాపురం చేస్తానంటూ తేల్చి చెప్పింది. వధువు డిమాండ్ విన్న వరుడు షాక్ అయ్యాడు. ఈ విషయాన్ని వరుడు కుటుంబసభ్యుల దృష్టికి తీసుకెళ్లాడు. వధువు డిమాండ్‌ను కుటుంబసభ్యులు వ్యతిరేకించడంతో, అతనితోపాటు కుటుంబసభ్యులపై సామూహిక అత్యాచారం కేసులో ఇరికిస్తానని బెదిరించింది. ఆ తర్వాత మరుసటి రోజు నుంచి నవ వధువు కనిపించకుండాపోయింది. దీంతో వరుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులకు అందిన సమాచారం మేరకు పెళ్లయిన రెండో రోజు తెల్లవారుజామున వధువు అత్తగారి నగలు, నగదుతో పారిపోయింది. మరుసటి రోజు ఉదయం ఈ విషయం వరుడి కుటుంబీకులకు తెలియడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంట్లో ఉంచిన బంగారు, వెండి నగలు, రూ.2 లక్షలతో వధువు పారిపోయిందని పోలీసులు తెలిపారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు సదరు మహిళ గురించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వధువు అసలు ప్రణాళికలు వెల్లడయ్యాయి. ఆమెకు ఇది మూడో పెళ్లి అని పోలీసులు చెప్పారు. ఇంతకు ముందు కూడా దొంగ పెళ్లికూతురు తన కుటుంబ సభ్యులతో కలిసి రెండు ఇళ్లను టార్గెట్ చేసి, తప్పుడు కేసులో ఇరికించి వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన్నట్లు పోలీసులు వెల్లడించారు.వరుడి మామకు ఢిల్లీలో కిరాణా దుకాణం ఉంది. అక్కడ ఓ మహిళ పని చేసేది. ఆ మహిళ చిత్తశుద్ధిని చూసిన ఆ యువకుడు ఇష్టపడ్డాడు. దీని తరువాత, ఇరు కుటుంబాల అంగీకారంతో, నవరాత్రుల సందర్భంగా అక్టోబర్ 11 న ఆలయంలో వివాహం జరిగింది. ఇక తొలిరోజు రాత్రి నుంచే వరుడికి చుక్కలు చూపించింది మాయలేడీ. డబ్బులు ఇవ్వకుంటే కేసుల్లో ఇరికిస్తానని బెదిరించింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఎన్నికల వేళ ఈసీఐ సంచలన నిర్ణయం..
## డీజీపీ తొలగింపునకు ఆదేశం




**న్యూఢిల్లీ:** జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జారా?ండ్ యాక్టింగ్ డీజీపీ అనురాగ్ గుప్తాను తక్షణం తొలగించాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యాక్టింగ్ డీజీపీ తన బాధ్యతలను అదే క్యాడర్‌లోని సీనియర్ మోస్ట్ డీజీపీ అధికారికి అప్పగించాలని శనివారంనాడు స్పష్టం చేసింది. గత ఎన్నికల సమయంలో అనురాగ్ గుప్తాపై వచ్చిన ఫిర్యాదులు, ఆయనపై తీసుకున్న చర్యలు ఆధారంగా ఈసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. అనురాగ్ గుప్తా స్థానంలో కొత్త డీజీపీ నియామకానికి వీలుగా సీనియర్ మోస్ట్ ఐపీఎస్ అధికారుల జాబితాను అక్టోబర్ 21వ తేదీలోగా తమకు సమర్పించాలని కూడా జారా?ండ్ ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘం ఆదేశించింది. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పక్షపాత వైఖరితో వ్యవహరించారంటూ జారా?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఫిర్యాదు చేయడంతో జారా?ండ్ ఏడీజీ (స్పెషల్ బ్రాంచ్) బాధ్యతల నుంచి గుప్తాను తొలగించారు. తిరిగి ఢిల్లీకి రీఅస్పైన్ చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేందుకు రాష్ట్రానికి తిరిగి రాకుండా ఆంక్షలు విధించారు. జారా?ండ్‌లో 2016లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోనూ గుప్తా అడిషనల్ డీజీపీగా అధికారాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలను ఎదుర్కొన్నారు. దీనిపై ఈసీ దర్యాప్తు నేపథ్యంలో గుప్తాకు ఛార్జిషీటు జారీ చేసి డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ జరిపారు. జారా?ండ్‌లో ప్రస్తుతం జేఎంఎం ఏకైక పెద్ద పార్టీగా అధికారంలో ఉంది. 30 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీకి ఉండగా, బీజేపీకి 25 మంది ఎమ్మెల్యేలు, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికలు-2024 షెడ్యూల్‌ను ఈసీఐ ఇటీవల ప్రకటించింది. ఆ ప్రకారం రెండు విడతలుగా నవంబర్ 13, 20 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## రష్యాకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి రష్యా పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 22, 23 తేదీల్లో కజాన్ వేదికగా 16వ బ్రిక్స్ సమ్మిట్ జరగనున్నాయి. ఈ సందర్భంగా మోదీని స్వయంగా పుతిన్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశానికి కదలనున్నారు.ఇక గడిచిన నాలుగు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ రష్యాకు వెళ్లడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం తర్వాత మాస్కోలో తొలిసారిగా ఈ ఏడాది జులైలో ప్రధాని పర్యటన చేపట్టారు. అప్పుడు 22వ భారత్?రష్యా శిఖరాగ్ర భేటీని నిర్వహించారు. ఇంకోవైపు రష్యాలోని భారత సంతతి ప్రజలతో మోదీ భేటీ కావడం గమనార్హం.'ప్రపంచ అభివృద్ధి, భద్రత కోసం ప్రపంచ దేశాల మద్ధతు కూడగట్టి దాన్ని బలోపేతం చేయడం' అనే థీమ్‌తో ఈ సమ్మిట్ నిర్వహించనున్నారు. దీంతో ప్రపంచ సమస్యలపైనా కీలకమైన చర్చలు చేపట్టనున్నారు.ఇక బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడం, భవిష్యత్ సహకారం కోసం ఈ శిఖరాగ్ర సమావేశం ఉపయోగపడుందని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు చేపడతారని వివరించింది. భవిష్యత్ లోనూ ఇరు దేశాల మధ్య సహకారం కోసం పని చేసేందుకు చర్చించనున్నారు.2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు కలిసి బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో సౌత్ ఆఫ్రికా చేరికతో గ్రూప్ పేరు బ్రిక్స్‌గా మారింది. 2024 జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు వచ్చి చేరాయి. దీంతో ప్రస్తుతం ఈ బ్రిక్స్ గ్రూపులో పది దేశాలు సభ్యులుగా ఉండటం కొసమెరుపు.

# దొంగ నాటకాలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం మొత్తం దోపిడీ చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. తాము హైదరాబాద్ నగర వాసులకు భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకూడదని, చెరువులలో ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రాను ప్రవేశపెట్టామన్నారు. హైడ్రాను చూసి భయపడేవారు ఎవరో కాదు ఆక్రమణలకు పాల్పడిన వారేనన్నారు. కుంటలలో, నాలాలలో గృహాలు కట్టుకుంటే వరదలు వచ్చిన సమయంలో ఇబ్బందులు పడేది కూడా ప్రజలేనని గమనించాలన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు సీఎం రేవంత్ అన్నారు. అలాగే కేటీఆర్, హరీష్ రావులు తమ ఫామ్ హౌస్ లు కాపాడుకోవడానికి, పేదలను ముందు ఉంచుతున్నానన్నారు. మూసీ భాదితులకు తాము ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నా కూడా బీఆర్ఎస్ నేతలు సహించలేక పోతున్నారన్నారు. అన్నీ లంగా మాటలు.. దొంగ నాటకాలు చేస్తూ బుల్డోజర్ లకు అడ్డంగా తగులుతామని చెబుతున్నారని, కానీ నేను కూడా అవసరం లేదు.. మా సీనియర్ నాయకుడు హనుమంతరావు చాలన్నారు. హరీష్ రావు చెప్పులు మోసే రకమని, తన ఇంటి ముందు చేతులు కట్టుకొని నిలబడ్డ రోజులు మరచిపోయావా అంటూ హరీష్ రావును ఉద్దేశించి ప్రసంగించారు. మూసీ పునరుజ్జీవం కోసం తాము తాపత్రయ పడుతుంటే.. అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అజీజ్ నగర్ లో హరీష్ రావు, జన్వాడ లో కేటీఆర్ ఫామ్ హౌస్ లు ఆక్రమణలకు పాల్పడి నిర్మించారని, వాటిపై నిజనిర్ధారణ కమిటీ వేస్తామన్నారు. పేదప్రజల పక్షపాతిగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ప్రతి హామీని



నెరవేరుస్తుందన్నారు. ఇటీవల ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని, నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు. అంతేకాకుండా.. రాష్ట్రంలో విద్యాభివృద్ధికై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, యూనివర్శిటీలు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తున్నామని, పేదల పక్షాన తానెప్పుడూ ఉంటానని సీఎం రేవంత్ అన్నారు.

**మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారు**

మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మరన్నారు. గాంధీ కుటుంబం నిర్ణయంతోనే పేదలకు న్యాయం జరిగిందని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎఐసిసి అగ్రనేత సోనియా గాంధీ ప్రధాని పదవి త్యాగం చేశారన్నారు. దేశం కోసం ఆస్తులు, సంపదను గాంధీ కుటుంబం త్యాగం చేసిందని, పదవులను త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందని, పదవులను గొప్ప వ్యక్తులకు ఇచ్చిన ఘనత సోనియాగాంధీ, రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. 1990లో భారత్ సద్భావనా యాత్రను దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ప్రారంభించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రదానం చేశారు. చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. గీతారెడ్డికి అవార్డు రావడం సంతోషంగా ఉందని, గీతారెడ్డికి అవార్డు ఇచ్చిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 2023లో జరిగిన ఎన్నికల్లో తాను పోటీ చేయలేనని గీతారెడ్డి చెప్పారని గుర్తు చేశారు. పేదల అభివృద్ధి కోసం గీతారెడ్డి పని చేశారని ప్రశంసించారు. నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని, హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారని, గండిపేటలో పేదలు ఇళ్ల కట్టుకోలేదన్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారని, కొంత మంది నేతలు హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతియ్యాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు లేదన్నారు. అజీజ్‌నగర్‌లో హరీష్‌రావుకు ఫాంహౌస్ లేదా? అని అడిగారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ది దోపిడి చరిత్ర అని, చెప్పులు లేకుండా తిరిగిన వారు ఇప్పుడు విమానాల్లో ఎలా తిరుగుతున్నారని రేవంత్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# జీవో 29 వెనుక భారీ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... జీవో 29పై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి చెప్పాలని ప్రశ్నించారు. అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తారేమోనని అభ్యర్థులు భయపడుతున్నారని చెప్పారు. నిరుద్యోగుల ఆందోళనపై బీఆర్ఎస్ కుట్ర చేసిందని మండిపడ్డారు. గ్రూప్-1 అభ్యర్థులు చేస్తున్న ర్యాలీలో చొరబడి గొడవలు సృష్టించాలని బీఆర్ఎస్ నేతలు చూశారని విమర్శలు చేశారు. నిరుద్యోగుల ముసుగులో గొడవలు సృష్టించాలనుకున్నారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

**కేటీఆర్ మీ అయ్యా పరువు తీశావ్...**

"నన్ను అరెస్ట్ చేసే దమ్ము తెలంగాణలో ఎవడికి ఉంది. నన్ను అరెస్ట్ చేయలేదు.. అడ్డుకున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మీ అయ్యా పరువు తీశావ్. నీదో బతుకు , నీ అహంకారం వల్లే నీ అయ్యకు ఈ గతి పట్టింది. నేను పేపర్ లీకేజి చేసినట్లు రుజువు చేయ్. నా సవాల్ స్వీకరించు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది . నీ బతుకు గురించి నాకు మొత్తం తెలుసు. అశోక్ నగర్ వస్తా అని ఎందుకు రాలేదు. డ్రగ్స్‌తో నీకు సంబంధం లేదని నిరుపించుకో. అయ్యా పేరు చెప్పి నేను రాజకీయాల్లోకి రాలేదు. మీదో బతుకు ఛీ. కాంగ్రెస్ , బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్ విధ్వంసానికి కుట్ర చేసింది. మేము చేసే ర్యాలీలో చొరబడి లేనిపోని కుట్రలు చేయాలనీ భావించారు" అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"విద్యార్థులు గో బ్యాక్ అని తరమడంతో బీఆర్ఎస్ నేతలు పారిపోయారు. చర్చలకు ఎవరు మమ్మల్ని పిలవలేదు. అక్కడ పోలీసులు అధికారులతో మాట్లాడారు అంతే. నిరుద్యోగుల పక్షాన అశోక్ నగర్ వెళ్లాం. జీవో నంబర్ 29 ద్వారా తెలంగాణ రిజర్వేషన్లను రద్దు చేసే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను అందరికీ అందివ్వాలని భావిస్తోంది. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి వైఖరి ఏందో చెప్పాలి. గ్రూప్ -1 రద్దు చేయాలనీ ఎవరు కోరుకోవడం లేదు. గతంలో బీఆర్ఎస్ పేపర్ లీకులు , ఇతర ఇబ్బందులను సృష్టించింది. పరీక్షలు రద్దు కాదు రీషెడ్యూల్ చేయాలనీ అభ్యర్థులు కోరుకుంటున్నారు. గతంలో సెంట్రల్ లైబ్రరీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చి బీఆర్ఎస్‌ను తిట్టి హామీలు ఇచ్చి వెళ్లారు. అది నమ్మిన నిరుద్యోగులు మాకు వేయాల్సిన ఓట్లు కాంగ్రెస్‌కు వేశారు. సోనియా గాంధీ బలి దేవత కానున్నారు. పోలీసులు విద్యార్థులను వారి తల్లిదండ్రులను బూతులతో తిట్టడం సరికాదు" అని బండి సంజయ్ మండిపడ్డారు.

గ్రూప్స్ అభ్యర్థులు, బండి సంజయ్ పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిని అయిన తాను గ్రూప్స్ అభ్యర్థుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి వివరించేందుకు వెళ్తున్నానని, తనకు దారి ఇవ్వాలని కోరారు. మహిళల్ని కొట్టే అధికారం మీకెవరిచ్చారు, ఇలా కేంద్ర మంత్రిని మీ ఇష్టరీతిన అడ్డుకునే హక్కు ఎవరిచ్చారంటూ పోలీసులపై సంజయ్ మండిపడ్డారు. పోలీసులు గో బ్యాక్ అంటూ గ్రూప్స్ అభ్యర్థులు నినాదాలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పోలీస్ వాహనం దిగి తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద రోడ్డుపై మళ్లీ బైఠాయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా జీవో 29పై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ తో కలిసి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, పార్టీ నేతలు రోడ్డుపైనే బైఠాయించారు. బండి సంజయ్ కి ఏం జరిగినా చూస్తూ ఊరుకునేది లేదని, వేలాది మంది నిరుద్యోగులు రక్షణగా నిలిచారు. 'చలో సెక్రటేరియట్' ర్యాలీ తీవ్ర ఉద్రిక్తత నడుమ కొనసాగుతోంది. నిరుద్యోగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం చేయాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టుపట్టారు. తెలంగాణలో మూసీ ప్రాజెక్టు, మరోవైపు గ్రూప్ 1 వాయిదా అంశాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. పార్టీల మధ్య చిచ్చు రాజేస్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తయినా ఒక్కసారి కూడా గ్రూప్ 1 ఉద్యోగులు భర్తీ చేయలేదు. ఇదివరకే రెండు పర్యాయాలు గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహించినా, రద్దు చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడంతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహణ మరింత ఆలస్యమైంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రిలిమ్స్ నిర్వహించి ఫలితాలు విడుదల చేసింది. మెయిన్స్ షెడ్యూల్ విడుదల చేసినా, అభ్యర్థులు జీవో 29 రద్దు చేయాలని లేకపోతే తమకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. అయితే దశాబ్దం గడిచినా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదేని ఇక ఆలస్యం చేసేది లేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉద్యోగాల భర్తీని ఆపేది లేదని స్పష్టం చేశారు.


గులాబీ నేతలు అరెస్ట్..

ప్రభుత్వం మొండిపట్టు వీడాలి. గ్రూప్ 1 అభ్యర్థులపై పోలీసుల లాఠీచార్జ్ సరికాదు. కోర్టును కూడా ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది. హైకోర్టు తీర్పును గౌరవించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీంతో సచివాలయానికి ర్యాలీగా వెళ్తున్న బండి సంజయ్‌ని మళ్లీ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద మళ్లీ పోలీసులు అడ్డుకుని, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను కారులో ఎక్కించుకుని పోలీసులు తీసుకెళ్లారు. దీంతో పోలీసుల వాహనాన్ని గ్రూప్-1 అభ్యర్థులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, గ్రూప్-1 అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది. గ్రూప్-1 అభ్యర్థులను పోలీసులు చెదరగొట్టారు. మరోవైపు తెలుగు తల్లి ఫ్లైఓవర్ దగ్గర బీఆర్ఎస్ నేతలను వరుసగా పోలీసులు అరెస్ట్ చేశారు. 29 జీవోను రద్దు చేసి తీరాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఏ పార్టీతో సంబంధం లేదు. 'రాజకీయాలు కాదు, విద్యార్థుల భవిష్యత్ చూడాలని అన్నారు. విద్యార్థుల పక్షాన అన్ని పార్టీలు పోరాటం చేస్తాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులతో వెంటనే చర్చించాలని' శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలతో హైదరాబాద్ అట్టుడుకింది. అశోక్‌నగర్ టు లోయర్ ట్యాంక్‌బండ్ ర్యాలీలతో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు హోరెత్తించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అనంతరం బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌లను కూడా అరెస్ట్ చేశారు. ఇక గ్రూప్ 1 అభ్యర్థుల మెరుపు ధర్నాతో లోయర్ ట్యాంక్‌బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ దద్దరిల్లింది. గ్రూప్ వన్ అభ్యర్థులకు మద్దతుగా వెళ్లిన కేంద్రమంత్రి బండి సంజయ్‌ని.. బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# జనవరిలో రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున అందించాలని నిర్ణయించి.. ప్రతీ ఏడాది రెండు విడుదలుగా అందించింది. అంటే ఎకరాకు ఏడాదికి రూ. 10వేలు అందించింది. అయితే గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతు బంధును రూ. 10 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతామని ప్రకటించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన రైతుబంధును అలాగే అందించింది. ఈ పథకంను ప్రక్షాళన చేయాలని, సాగులేని భూములకు కూడా రైతు బంధు అందుతుందని, అనర్హులను ఏరివేసి అర్హులైన నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని పేర్కొన్నారు. అయితే ఇందు కోసం గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి రైతు అభిప్రాయాలు సేకరించారు. ఇంతలో రైతు రుణమాఫీ చేయడంతో రైతు బంధును చెల్లించలేదు. రైతులు, ప్రతిపక్షాల నుంచి రైతు భరోసా నిధులపై ఒత్తిడి పెరిగింది. ఈ తరుణంలో అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అయితే రైతు భరోసా పాత వారికే ఇస్తారా? లేదా 5 ఎకరాల్లోపు ఇస్తారా? అనే చర్చ సాగుతోంది. ఎందుకంటే గతంలో సాగులేని భూములకు కూడా రైతు బంధును పొందారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చేసి అర్హులైన వారికి రైతు భరోసా అందిస్తామని అంటున్నారు. రైతు భరోసాను ఏడాదికి రూ. 15,000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో సగం రూ.7,500 ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం వరికోతలు ప్రారంభం అయ్యాయి. జనవరిలో మళ్లీ పంట వేసేందుకు రైతులు సిద్ధం కానున్నారు. అయితే అప్పుడే రైతు భరోసా నిధులు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి గత పెట్టుబడి సమయంలోనే రూ.7,500 ఇవ్వాల్సి ఉంది. అప్పుడు




రుణమాఫీ చేయడంతో ఆ తరువాత ఒకేసారి రూ.15వేలు అందిస్తారన్న ప్రచారం సాగింది. కానీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటనతో రూ.7,500 చెల్లించే అవకాశం ఉంది.

## పేదల జీవితాలంటే తమాషాగా ఉందా!

-మొదటిపేజీ తరువాయి



ఆ స్థలంలో సుందరీకరణ చేస్తామనుకుంటే బిజెపి సహించదు. బాధిత ప్రజల పక్షాన మేం నిలబడుతామని అన్నారు. బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించడం, ఆధునీకరించడం, రోడ్ల నిర్మాణం, ప్రజలకు ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించడంతో పాటు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేలా బిజెపి అండగా ఉంటున్నది. ఇక్కడి ప్రజలెవ్వరూ తమకు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరలేదు. కాని, రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల కూల్చివేతలకు పాల్పడుతోంది. ఏండ్లకేండ్లు కాయాకష్టం చేసి ఇటుక, ఇటుక పేర్చి ఇండ్లు కట్టుకుంటే.. ఇప్పుడు ఆ పేదల ఇండ్లను కూల్చుతామనడం అన్యాయమని అన్నారు. రాత్రికి రాత్రి బుల్డోజర్లతో ఇండ్లు కూల్చానుకోవడం ఏమాత్రం సరికాదు. ప్రాణాలకు తెగించైనా పేదల ఇండ్ల కూల్చివేతలను మేం అడ్డుకుంటాం. పేద ప్రజలను ఈ ప్రాంతం నుంచి వేరుచేస్తామంటే ఊరుకునేది లేదు. గతంలో కేసీఆర్ మూసీనదిని కొబ్బరినీళ్లతో నింపుతామని ప్రకటించి, అడ్రస్ లేకుండా పోయిండు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ పేరుతో ఇండ్లు కూల్చివేయాలని ప్రయత్నిస్తున్నడు. ప్రభుత్వమే వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్, జీహెచ్ఎంసీ మొత్తం హైదరాబాద్ లో షామీర్ పేట, కుత్బుల్లాపూర్ నుంచి మొదలు డ్రైనేజీ వాటర్ ను మూసీలో కలుపుతున్నాయి. డ్రైనేజీ మళ్లింపు, డైవర్షన్ లేకుండా లక్షల కోట్లు ఖర్చుపెట్టినా మూసీ సుందరీకరణ సాధ్యం కాదు. ముందుగా ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. పైపులైన్లు నిర్మించి, ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు. మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ ను నిర్మించి, ఆ తర్వాత మూసీ సుందరీకరణ చేయండి. పేదవాడి ఇండ్లు కూల్చాలనుకుంటే బాధిత ప్రజల పక్షాన బిజెపి నిలుస్తుంది. ముందు మాపై బుల్డోజర్లు తీసుకొచ్చి.. అప్పుడు పేదల ఇండ్ల కూల్చివేయండి. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉంటుందో తెలుస్తుంది. పేదలకు అండగా బిజెపి ఉంటుంది. పోరాటానికి మనందరం సిద్ధం కావాలని అన్నారు.

## గత పాలకుల వల్లే మురికి కూపంలా మూసీ

-మొదటిపేజీ తరువాయి



వెళ్తాయని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా మూసీ మురికికూపంగా మారడానికి గత పాలకులే కారణమని ఆయన వ్యాఖ్యల్ని కేటీఆర్ సమర్థించారు. గత పాలకులు ఎవరో సైతం ప్రజలకు చెబుతూ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజలకు 4 విషయాలు తెలిపేందుకు ఇక్కడికి వచ్చా. భారతదేశంలోనే అతిపెద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నాగోల్ లో ఉంది. 320 ఎంఎన్‌డీ సివరేజ్ ప్లాంట్. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్ కతా, బెంగళూరు సహా దేశంలోని ఏ నగరాలలోనూ ఇంత పెద్దది లేదు. పాతదాంట్లో 170 ఎంఎల్‌డీ సామర్థ్యం. రెండూ కలిపితే 500 ఎంఎల్‌డీ సామర్థ్యంతో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఉంది. హైదరాబాద్ లో ఉండే ప్రతి నాలా, పైనుంచి అనంతగిరి నుంచి వచ్చే నీళ్లు అయినా గ్రావిటీ ద్వారా అంతా మూసీలోకి వస్తుంది. గత పాలకుల వల్లే మూసీ మురికికూపంగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. అది ముమ్మాటికీ నిజం. 2014లో కేసీఆర్ సీఎం అయ్యేదాకా ఎవరు సీఎంగా ఉన్నారో, ఏ పార్టీ అధికారంలో ఉందో ప్రజలకు తెలుసు. ఆ తరువాత ఇప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉందో మీకు తెలుసు. దేశంలో అత్యంత కాలుష్య కోరల్లో ఉన్నది మూసీ నది అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 2015లో చెప్పింది. అంటే మూసీ నదిని మురికికూపం చేసింది అగ్రభాగం కాంగ్రెస్ పార్టీ, వారి ప్రభుత్వం చేగయా.. మిగతాది 17 వరకు పాలించిన టీడీపీ వాళ్లు కొంత భాగం చేశారు. తిలా పాపం తలా పిడికెడు అంటూ మూసీకి నష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా నీటిని స్వచ్ఛంగా మార్చేందుకు సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి మేలు చేసిన ఘనత మాదే' అని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లో ప్రతిరోజూ 2 వేల ఓఒఆ (20 కోట్ల లీటర్లు) లీటర్ల మురికి నీరు తయారవుతోంది. ఒక్క ఎంఎల్‌డీ అంటే ఒక్క మిలియన్ లీటర్ పర్ డే. మిలియన్ అంటే పది లక్షలు. 320 ఎంఎల్‌డీ కెపాసిటీ అంటే 3 కోట్ల 20 లక్షల ఎంఎల్ డీ ఉత్పత్తి అవుతోంది. వంద శాతం సివరేజ్ చేస్తున్న ఏకైక నగరం హైదరాబాద్. మూసీకి పూర్వవైభవం తెస్తామని కేసీఆర్ అన్నారు. మా మేనిఫెస్టోలో కూడా మూసీ విషయం ప్రస్తావించాం. ఇంటిని కట్టాలంటే ఇసుక, రాయి, గుంపు మేస్త్రీ, కరెంట్ అన్ని విషయాలు చూసుకోవాలి. కేసీఆర్ ప్రకారం ముందు మురికి నీళ్లు శుభ్రంగా చేయాలన్నారు. అందుకోసం 3,866 కోట్లతో 1200 పైచిలుకు సామర్థ్యం కలిగిన ప్లాంట్లు కట్టాం. అంబర్ పేటలో 300 ఎంఎల్‌డీ, నాగోలులో 320 ఎంఎల్‌డీ, కూకట్ పల్లిలో 120 ఎంఎల్‌డీ, ఉప్పల్ లో రేవంత్ ప్రారంభించిన చోట, మల్కాజిగిరి, రాజేంద్రనగర్లో ఎస్టీపీలు పెట్టాం. కోకాపేటలలో 15 ఎంఎల్‌డీ ల ఎస్టీపీని సబితక్క, నేను ప్రారంభించాం. రేవంత్ కొత్తగా చేసిందేమీ లేదు. 2000 ఓఒఆ చేసేందుకు ఇదివరకే కేసీఆర్ ఆ ప్రాజెక్టులు పూర్తి చేశారు. బీఆర్ఎస్ చేసిన వాటిని సీఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తారు.

బ్రిడ్జిలు కట్టడం..

నీళ్లు శుద్ధి చేయడం తొలి పని. 57.5 కిలోమీటర్లు హైదరాబాద్ లో మూసీ పరివాహక ప్రాంతం ఉంది. ఈ పరిధిలో 84 మీటర్ల జారడుబండలాగ మూసీ ఉంది. మూసీని ఆపాలంటే చెక్ డ్యామ్ కట్టాలి. దాంతోనే బోటింగ్ వస్తుంది. కానీ మూసీకి అడ్డంగా 14 బ్రిడ్జిలు కట్టాలి. మూసారాం బాగ్ బ్రిడ్జిని శంకుస్థాపన చేశాం. అప్పటి నవాబు 1591లో హైదరాబాద్ మూసీకి దక్షిణం వైపు ఉంది. కానీ 1947 వరకు నయాపూల్, పురానాపూల్ లాంటివి మాత్రమే ఉన్నాయి. హైకోర్టు, సాలార్ జంగ్ మ్యూజియం లాంటివి అదే విధంగా ఉంటూ అంతా నిర్మించుకోవాలి. ఆధునికంగా, అభివృద్ధి చెందినట్లు ఉంటూ ఫ్రాన్స్, గ్రీస్ కు మేం పంపిన ఇంజినీర్లు అంతా పరిశీలించి వచ్చారు.

బ్రిడ్జిల కింద చెక్ డ్యాం కట్టాలి..

బ్రిడ్జిల కింద నీళ్లు నిల్వ ఉండేలా చెక్ డ్యాం కట్టాలి. దాంతోనే ఏదైనా ప్రమోజనం ఉంటుంది. నాలుగో విషయం.. పారిశ్రామిక కాలుష్యం అరికట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టుతో గజ్వేల్ కొండపోచమ్మ సాగర్ హైదరాబాద్ మీద కుండలాంటిది. కొండపోచమ్మ నీళ్లను మూసీలో, గండిపేటలో పోస్తే తీసుకొచ్చి పోస్తే నీళ్లు శుద్ధి అవుతాయని' కేటీఆర్ అన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 26వ తేదీకి వాయిదా



రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిపడింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే, కేబినెట్ మీటింగ్ వాయిదాపడడానికి కారణాలు తెలియరాలేదు. అయితే, కేబినెట్ మీటింగ్‌లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో

# శిక్షల శాతం పెంచాలి!



**రాజన్న సిరిసిల్ల :** విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రోత్సాహకాలుశనివారం రోజున జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టు లలో నిందుతులకు శిక్షలు విధముగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి కెసుల్లో శిక్షల శాతం పెంచాలని, పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక చోరవతో కేసుల్లో పురోగతి సాధిస్తూ, కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్బెయిలబుల్ వారెంట్లను నిందితులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లాలో హిస్టరీ, రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత పై ప్రజలను, వ్యాపారస్థులకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, అక్రమ కార్యకలాపాలు అయిన గంజాయి, గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పిడిఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.మీకోసం ప్రోగ్రాంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ రోడ్ ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు, షీ టీమ్ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు
తెలంగాణ రాష్ట పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వివిధ విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సి.ఐ కృష్ణ, మొగిలి , శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్ఐ లు యదగిరి, మధుకర్, రమేష్,ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**తుగ్గలి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు,టిడిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహిస్తున్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు శనివారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు,అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాతన గ్రామం నందు ఉపాధి హామీ నిధుల కింద ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులకు వారు భూమి పూజ నిర్వహించారు.రాతన గ్రామం నందు 200 మీటర్ల విస్తీర్ణంలో ఉప్పరి గిడ్డయ్య ఇంటి నుండి బోయ వెంకట నాయుడు వామిదొడ్డి వరకు గల సిసి రోడ్డు ఏర్పాటుకై అధికారులు మరియు మండల టిడిపి నాయకులు భూమి పూజ నిర్వహించారు.భూమి పూజ అనంతరం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతాయని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోతాయని వారు తెలియజేశారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలలో రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపడతాయని వారు తెలియజేశారు. అదేవిధంగా గ్రామాలలో గల సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆలోచన




విధానంతో మరియు కేంద్ర సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకట రాముడు చౌదరి,ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్,బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, గృత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఈరన్న స్వామి,కృష్ణమూర్తి చౌదరి, కాలయ్య ఆచారి,మాజీ ఎంపీటీసీ సభ్యులు మారెన్న, మై రాముడు, రాతన కొత్తూరు కోటేశ్వరుడు,మామిళ్ళకుంట తిమ్మప్ప,గ్రామ కమిటీ అధ్యక్షుడు సంజీవ,మేకల లక్ష్మన్న, దేవేంద్ర,ఈరన్న, చెన్నంపల్లి మా భాష,పెండేకల్ చాంద్ భాష, జయసింహ,వీఆర్వో నాగేంద్ర, ఏపీవో హేమ సుందర్, పంచాయతీ కార్యదర్శి శివ,ఈసీ ప్రదీప్ తదితర మండల నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్ధులకు అవగాహన

**హుస్నాబాద్ :** మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్..ఎస్ఐ మహేష్ మరియు షీటీమ్ బృందం.. మహిళల సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలి. విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నతంగా ఎదుగుతారు. ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి. తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.
సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు.. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషన ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందిం చాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విశ్వనాథం, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్.మరియు తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ

**పెద్దపల్లి :** జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోబో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




## వరి పంట రైతులకు వెంటాడుతున్న వనరుడు

- తడుస్తున్న వరి ధాన్యం
- ఆందోళన చెందుతున్న రైతులు





**వాస్తవ నేస్తం,పోతంగల్ :** మండలంలో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రైతులు కల్లాల్లో, రోడ్డు ఇరువైపుల ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది.ఆరుకాలం కష్టించి సాగుచేసిన పంట వర్షానికి తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కొంత మంది రైతులు తమ ధాన్యాన్ని పట్టాలు కప్పి కాపాడుకున్నప్పటికీ ఆపట్టాలపై నీళ్లు నిలిచి కొంతమేరకు ధాన్యం తడిసిపోయింది. ప్రవేట్ కు అమ్ముకుందామనుకుంటే తక్కువడ్లు ఉన్నాయని వారు నిరాకరిస్తున్నారనీ. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ధాన్యాన్ని వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చిరుత కనిపించిందా... లేదా

**హైదరాబాద్ :** మియాపూర్ మెట్రో స్టేషన్ దగ్గర కనిపించిన చిరుత ఎక్కడ? పోలీసులు దాని ఆచూకీ కనుకున్నారా? లేదా? హైదరాబాద్లో ప్రస్తుతం వినిపిస్తున్న ప్రశ్న ఇది. నిన్న రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక నిర్మాణంలో బిల్డింగ్ లో పని చేస్తున్న కార్మికులు చిరుతను చూశారు. సెల్ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీశారు. పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. పోలీసులు అటవీ శాఖ అధికారులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు. కానీ.. చిరుత ఆచూకీ కనిపించలేదు. కానీ.. ఆ వీడియోలు మాత్రం క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. ఈ మహానగరంలోకి చిరుత ఎక్కడ నుంచి, ఎలా వచ్చింది అనే అంశాన్ని గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు.అయితే.. మెట్రో స్టేషన్ వెనక 200 ఎకరాల మేర ఖాళీ స్థలం, అడవి ఉంది. అందులో నుంచే చిరుత వచ్చి ఉంటుందని అంటున్నారు. మరోవైపు ఇది చిరుత కాదని.. అడవి పిల్లి అయ్యి ఉండొచ్చనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. స్థానికులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎవరికైనా చిరుత ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులి జాడ గుర్తించాలని నిర్ణయించారు. స్థానికులు మాత్రం క్షణక్షణం భయాందోళనలో ఉన్నారు. చిరుత ఎక్కడి నుంచి వచ్చిందనే దాని కంటే ఎక్కడి వెళ్లిందనేది అనేది వింతగా మారింది. అది మళ్లీ అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయిందా? లేకపోతే జనావాసాల్లోనే తిరుగుతుందా? అని భయాందోళన నెలకొంది.హైదరాబాద్ నగరంలోని మియాపూర్ మెట్రో స్టేషన్సమీపంలో చిరుత పులి సంచరించినట్లు ఓ వీడియో వైరల్గా మారిన తరుణంలో.. ఆ వీడియోపై అటవీశాఖ అధికారులు క్లారిటీ ఇచ్చారు. మియాపూర్లో సంచరించింది చిరుత పులి కాదని.. అడవి పిల్లి అని అధికారులు నిర్ధారించారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.నిన్నటి నుంచి కూడా ఫారెస్ట్ అధికారులు ఆ జంతువు కోసం సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. అది సంచరించిన ప్రాంతాలను పరిశీలించారు. ఫైనల్ గా పగ్ మార్క్స్ ఆధారంగా అది పులి కాదు.. పిల్లి అని తేల్చారు. ఇక్కడ తిరిగిన జంతువు పాదముద్రలు 3.5 సెంటీమీటర్లు ఉన్నాయని శంషాబాద్ ఆఈూ విజయానంద్రావు తెలిపారు.

## గంజాయి అమ్ముతూ అడ్డంగా దొరికిన 4 సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు

**హైదరాబాద్ :** అత్యాశ, భయం.. ఈ రెండూ మనిషిని ఎంత దూరమైనా తీసుకెళ్తుంది, ఎంతటి తప్పునైనా చేస్తుంది. సాఫ్ట్వేర్ ఉద్యోగం, నెల తిరక్కుండానే జీతం.. హ్యాపీగా సినిమాలు చూస్తూ, ఫ్రెండ్స్తో పార్టీలు చేసుకుంటూ లైఫ్ను ఎంజాయ్ చేయాల్సిన యువకులు తపపుడు దారి వెతుక్కున్నారు. వచ్చిన జీతం చాలట్లేదు అనుకున్నారో లేక సైడ్ ఇన్కమ్గా పనికొస్తుంది అనుకున్నారో కానీ ఓ దందాకు తెర తీశారు. అది చట్టబద్ధమైనది అయితే అందరూ మెచ్చుకున్ననే వారు, కానీ హైదరాబాద్కు చెందిన ఈ సాఫ్ట్వేర్ ఉద్యోగులు చేసిన పనికి పోలీసులు కటకటాల్లోకి పంపించారు. హైదరాబాద్ లోని కేపీహెచ్బీకి చెందిన 4 యువకులు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ స్థానికంగా ఓ హాస్టల్లో ఉంటున్నారు. ఇదే సమయంలో ఉద్యోగం చేస్తూనే మాదక ద్రవ్యాలను విక్రయిస్తూ పోలీసులకు రెడ్ హ్యాండెండ్గా దొరికిపోయారు. విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఆ కుర్రాళ్లపై నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలు అమ్ముతుండగా బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. ఎస్వోటీ పోలీసులు ఆ యువకులపై నిఘా పెట్టారు. సరిగ్గా మాదకద్రవ్యాలు అమ్ముతున్న సమయంలో హాస్టల్పై దాడి చేసి.. నలుగురు యువకులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ క్రమంలో యువకుల నుంచి 1600 గ్రాముల ఎండు గంజాయిని, 4 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా హాస్టల్స్లో గంజాయి పట్టుబడడం ఇదే తొలిసారి కాదు. గతకొన్ని రోజుల క్రితం హైదరాబాద్లోని ఎస్సార్నగర్లో కూడా గంజాయి, డ్రగ్స్ కళకళం రేపింది. ఎస్సార్ నగర్లోని ఓ బాయ్స్ హాస్టల్లో సోదాలు నిర్వహించిన అధికారులు ఏంగా 12 లక్షల విలువైన డ్రగ్స్ను స్వాధీనం చేసుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది. 250 గ్రాముల గంజాయి, 115 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ లభ్యం కావడం అందరినీ షాక్కి గురి చేసింది. ఆ సమయంలో పోలీసులు ముగ్గురు యువకులను అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్లో అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు.

## యువకులకు శిరోముండనం చేయించిన ఎస్సై

**మహబూబ్ నగర్ :** నాగర్కర్నూల్ జిల్లాలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. లింగాల పోలీస్స్టేషన్లో యువకులకు శిరోముండనం చేయించడం కలకలం సృష్టిస్తోంది. ఓ కేసు విషయంలో ముగ్గురు యువకులకు పోలీస్ స్టేషన్కు పిలిపించిన ఎస్సై శిరోముండనం చేయించాడు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం నాగర్కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతన్న యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల పోలీస్స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంకులో పెట్రోల్ విషయంలో యువకులు, సిబ్బంది మధ్య గొడవ జరిగింది. పెట్రోల్ బంక్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు యువకులను పీఎస్కు తరలించారు. ముగ్గురు యువకుల్లో ఒకడు ఎస్సై ముందు నిల్చోని తల దువ్వడంతో ఆగ్రహంతో రగిలిపోయాడు. దీంతో ముగ్గురు యువకులకు శిరోముండనం చేయించాడు ఎస్సై జగన్.మరుసటి రోజు మనస్తాపంతో సదరు యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని గమనించిన కుటుంబసభ్యులు, స్థానికుల సాయంతో హుటాహుటీన నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com